భార్య వజ్రమ్మ కు అన్నం తినిపిస్తున్న భర్త చంద్రమౌళి

అందరూ ఉన్న అనాథల్లా..

- జీవిత చరమాంకం.. నరకప్రాయం
- ముత్తారం మండలం కేశన్‌పల్లిలో వృద్ధ దంపతుల అవస్థలు
- ఐదు నెలలుగా వృద్ధురాలు మంచానికే పరిమితం.. వృద్ధుడి సపర్యలు
- పట్టించుకోని కొడుకు, కూతుళ్లు

ముత్తారం, జూలై 22: నవమాసాలు మోసి కనీ పెంచిన బిడ్డలూ, కొడుకు ఉన్నా ఈ వృద్ధ తల్లిదండ్రులు అనాథల్లా బతుకీడుస్తున్నారు. జీవితచరమాంకంలో చేరదీసేవారు లేక దిక్కులే నివారిలా అవస్థలు పడుతున్నారు పెద్దపల్లి జిల్లా ముత్తా రం మండలం కేశన్‌పల్లికి చెందిన కసివోజ్జుల చంద్రమౌళి (83), వజ్రమ్మ (78) దంపతులు. వారి దీన స్థితి చూస్తే ఎవరైనా అయ్యో పాపం అనాల్సిందే. వీరికి కొడుకు రమణాచారి, కూతుళ్లు విజయ, రమ ఉన్నారు. అందరికి పెళ్లిళ్లు కావడంతో ఎక్కడివారు అక్కడే ఉంటున్నారు. ఎవరూ పట్టించుకోకపోయినా ఉన్నదాంట్లో హాయిగా బతుకుతున్న వీరి జీవితంలో ఐదు నెలల క్రితం జరిగిన ఓ ప్రమాదం ఆగమాగం చేసింది. వజ్రమ్మ కాలు జారి పడడంతో వెన్నుపూస సమస్య వచ్చింది. నడవలేని, కూర్చోలేని స్థితికి చేరింది. కొద్దిరోజులు కూతుళ్ల వద్ద ఉన్నా, ఏమైందో గానీ మూడు నెలల క్రితం మళ్లీ స్వగ్రామానికి వచ్చారు. అప్పటి నుంచీ చంద్రమౌళే తన భార్యకు అన్నీతానై చూసుకుంటున్నాడు. ఆమె కదిలే స్థితిలో లేకపోవడంతో పడుకున్న చోటే స్నానం పోస్తూ, అన్నం తినిపిస్తున్నాడు. తల్లిదండ్రులు ఇన్ని కష్టాలు పడుతున్నా కొడుకు మాత్రం కన్నెత్తిచూడడం లేదు. దగ్గరిలోని గోదావరిఖని లోనే స్థిరపడ్డ అతను, స్థానికులు ఫోన్ చేసి విషయం చెప్పినా తనకేంపట్టనట్లు వ్యవహరిస్తున్నాడు. తల్లిదండ్రులు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో కన్నీటిపర్యంతమవుతున్నారు. తమను చూడక, పట్టించుకోక ఆరేండ్లు అవుతున్నదని దుఃఖిస్తున్నారు. తమ పేరుపై భూమి ఉంటే కొంత బిడ్డలకు ఇచ్చామని, మిగిలిన స్థలం అమ్మి డబ్బు లు కొడుకుకు ఇచ్చామని, ఇంత చేసినా తమ పై కనికరం చూపడంలేదని తల్లడిల్లుతున్నారు. కాగా, వారి దయనీయపరిస్థితిని చూసి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, అధికారులు స్పం దించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

కలెక్టర్ కోయ శ్రీహర్ష

ముత్తారం, జూలై 25: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ముత్తారం, లక్కారం, పోతారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను గురువారం ఆయన తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు.విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను పరీక్షించారు. కాసేపు ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు బోధించారు. లక్కారం లోని పాఠశాల ప్రహరీ పాక్షికంగా దెబ్బతినడాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించారు. పోతారం జడ్పీహెచ్ఎస్ గ్రౌండ్ చదును చేయించాలని, ప్రహరీ నిర్మించాల న్నారు. ముత్తారం ఎంపీపీఎస్ పాఠశాలలో కూలి పోయే దశలో నిరూపయోగంగా ఉన్న తరగతి గదులను తొలగించాలని ఆదేశించారు.

అర్హులకు రుణమాఫీ అందేలా చర్యలు

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముత్తారం పీఏసీఎస్, తహసీల్, ఎంపీడీవో, పీహెచ్‌సీలను తనిఖీ చేశారు. పీఏసీఎస్‌ను సందర్శించిన కలెక్టర్ రైతుల రుణాల రెన్యువల్ ప్రక్రియను పరిశీలించారు. తహసీల్ కార్యాలయంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆయన వెంట డివిజనల్ పంచాయతీ అధికారి కే సతీశ్, తహసీల్దార్ సుమన్, ఎంపీడీవో లలిత, డిప్యూటీ డీఎంహెచ్‌వో రవిసింగ్, డాక్టర్ అమరేందర్ రావు, ఎంపీవో బీ వేణుమాధవ్, పీఆర్ ఏఈ ఎం.వరలక్ష్మి, ఏవో శ్రీకాంత్, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ఏపీఎం పద్మ, ప్యాక్స్ సీఈవో ప్రసాద్,అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతుల వెల్లువ

మండలంలో పర్యటించిన కలెక్టర్‌కు పలువురు వినతి పత్రాలు అందించారు. నక్సలైట్ల పునరావాస పథకం కింద తనకు సాగు భూమి మంజూరు చేయాలని మైదంబండకు చెందిన మాజీ నక్సలైట్ బియ్యాని పోచమల్లు అలియాస్ శ్యాం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని సీతంపల్లిలో పంచాయతీకి చెందిన నద్దినాల భూమిని గ్రామానికి చెందిన అన్నం రాజమల్లు కబ్జా చేశాడని, గ్రామస్తులు వినతి పత్రం అందించారు.

వారం దాటినా వీడని ముసురు

కోల్‌సిటీ :గోదావరిఖనిలో కురుస్తున్న వర్షం

మంథని/మంథని రూరల్, జూలై 25: మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలను వారం నుంచి ముసురు వీడడం లేదు. బుధవారం ఉదయం 8:30 నుంచి గురువారం ఉదయం 8:30గంటల వరకు మంథని డివిజన్‌లో 85.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కమాన్‌పూర్‌లో 23.8 మి.మీ, అత్యల్పంగా ముత్తారంలో 18.8 మి. మీ వర్షపాతం నమోదైంది. మంథనిలో 23.4 మి.మీ, రామగిరిలో 19.8 మి.మీ నమోదైంది.

నగరంలో రోడ్లన్నీ జలమయం

కోల్‌సిటీ, జూలై 25: రామగుండం కోల్ బెల్ట్ ప్రాంతాన్ని ముసురు ముంచెత్తింది. బుధవారం రాత్రి నుంచి గురువారం సాయంత్రం దాకా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో జనజీవనం స్తంభించింది. గోదావరిఖని ఫైవింక్లయిన్ రైల్వే వంతెన వద్ద వరద ఉధృతంగా ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. శివారు కాలనీల్లో ఇళ్ల మధ్యలోకి మోకాలు లోతు వర్షపు నీరు చేరింది. దీంతో జనం ఇళ్ల నుంచి బయటకు రాలేకపోయారు. నాలుగై దు రోజులుగా వరుసగా వర్షాలు పడుతుండడంతో వాతావరణ మార్పు వల్ల పారిశ్రామిక ప్రాం తంలో జ్వరాలు కూడా ప్రబలుతున్నాయి. కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు డివిజన్లలో పారిశుధ్య పనులు చేపడుతున్నారు.

కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు తేలిపోతయి

- కేటీఆర్ మేడిగడ్డ టూర్‌తో పటాపంచలైతయి
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

మాట్లాడుతున్న కోరుకంటి చందర్

గోదావరిఖని, జూలై 25: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మేడిగడ్డ టూర్‌తో కాళేశ్వరంపై ఇన్నాళ్లూ కాంగ్రెస్ చేసిన కుట్రలు పటాపంచలవుతయని, తేలిపోతయని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం గోదావరిఖని చౌరస్తాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. తెలంగాణకే తలమానికంగా నిర్మించిన కాళేశ్వరంతో ఎక్కడ గత బీఆర్ఎస్ సర్కారుకు పేరువస్తుందోనన్న భయంతో ప్రాజెక్టుపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు. ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శుక్రవారం మేడిగడ్డ బరాజ్ వద్దకు వెళ్లి పరిశీలించి, అక్కడి పరిస్థితులను ప్రజలకు తెలియజేస్తారని వివరించారు.

27న వృత్తి విద్యా శిక్షణ అభ్యర్థులకు పరీక్షలు

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 25: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందిన అభ్యర్థులకు ఈ నెల 27న సింగరేణి సెక్టార్-3 పాఠశాలలో పరీక్షలు ఉంటాయని అధికార ప్రతినిధి రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం ప్రభావిత, కార్మిక, కార్మికేతర మహిళలకు శిక్షణనందించినట్లు తెలిపారు. ఈ శిక్షణ పొందిన వారికి శనివారం ఉదయం 10 గంటలకు పరీక్షలు ఉంటాయని వివరించారు. శిక్షణ పొందిన ప్రతిఒక్కరు పరీక్షలకు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

రేపు స్పాట్ కౌన్సెలింగ్

సుల్తానాబాద్/మంథని, జూలై 25: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథనిలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీకి ఈనెల 27న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాళ్లు జి. దేవేందర్ రెడ్డి,శ్రీనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో గురుకుల కళాశాలల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలోపు హాజరు కావాలని కోరారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్ పోర్ట్ పోయినది

ముత్యం కుమార్, S/o: స్వామి, గ్రా॥ తారుపల్లి, మం॥ కాల్వ శ్రీరాంపూర్, జి॥ పెద్దపల్లి అను నాయొక్క పాస్ పోర్ట్ (No: K4135142) 5 నెలల క్రితం మా ఇల్లు కూల్చివేసి మరో ఇంటికి షిఫ్ట్ అయ్యేటప్పుడు పోయినది. దొరికిన వారు సంప్రదించండి.
సెల్: 96033 50915

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

పత్తిపాక బాధితుల్లో డెంగీ లక్షణాలు లేవు

ధర్మారం,జూలై25: ఈ నెల 23న పత్తిపాకలో నిర్వహించిన వైద్య శిబిరంలో జ్వర పీడితుల నుంచి సేకరించిన రక్త నమూనాల ను పరీక్షించగా డెంగీ లక్షణాలు లేవని తేలిందని నంది మేడారం పీహెచ్‌సీ డాక్టర్ సుస్మిత తెలిపారు. గ్రామంలో ఇది వరకు 12 మందికి డెంగీ జ్వరాలు ఉన్నట్లు నిర్ధారణ అయి నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో 96 మంది జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించి పెద్దపల్లి లోని జిల్లా ప్రధాన దవాఖానకు పంపించినట్లు తెలిపారు.

నేత్ర వైద్యశిబిరం

కమాన్‌పూర్, జూలై 25: జూలపల్లిలోని సాన గార్డెన్‌లో లయన్స్ క్లబ్, కరీంనగర్ రేకుర్తి దవాఖాన ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని మంథని ఆర్డీవో హనుమా నాయక్ ప్రారంభించారు. అనంతరం ఆర్డీవోతోపాటు, తహసీల్దార్ ఆరిఫొద్దీన్‌లను లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. 100 మందికి కంటి పరీక్షలు చేసి 40 మందిని ప్రత్యేక బస్సులో రేకుర్తి దవాఖాకు తరలించారు. పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, ఎస్ఎంఎస్ పీవో నూక రమేశ్, క్లబ్ పీఎస్‌టీలు సాన రామకృష్ణారెడ్డి, శంకర్, విజయ్‌కుమార్, సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి పాల్గొన్నారు.

మినీ స్టేడియంగా ఏర్పాటు చేయాలి

సుల్తానాబాద్ రూరల్,జూలై 25: గర్రెపల్లి హైస్కూల్ క్రీడా ప్రాంగణాన్ని మినీ స్టేడియంగా ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల రవీందర్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్‌లను కోరారు. గర్రెపల్లి గ్రామం వాలీబాల్‌కి పుట్టినిల్లు లాంటిదని, ఇక్కడి నుంచి ఎంతో మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించారని గుర్తు చేశారు. గర్రెపల్లి హైస్కూల్ గ్రౌండ్‌ను మినీ స్టేడియంగా ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డు వైపులో ఉన్న ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు.

28న రాజకీయ చరిత్ర గోష్ఠి

మంథని, జూలై 25: కరీంనగర్ జిల్లా రాజకీయ చరిత్రపై మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నట చర్చా గోష్ఠిని విజయవంతం చేయాలని వ్యవస్థాపక అధ్యక్షుడు కొండెలా మారుతి కోరారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయనా మట్లాడారు. ఈ నెల 28న మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో కరీంనగర్ ఫిలిం భవన్‌లో ఉమ్మడి జిల్లా రాజకీయ చరిత్రపై చర్చా గోష్ఠి ర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనంతం పోస్టర్ విడుదల చేశారు. సంస్థ ప్రతినిధులు రామడుగు మారుతి, ఖాజా మొహినుద్దీన్, గాయకుడు సర్వ చిన్న బాపు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తీరని అన్యాయం

కాల్వశ్రీరాంపూర్, జూలై25: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు సువర్ణ బిట్టు ఆరోపించారు. కాల్వశ్రీరాంపూర్‌లో గురువారం ఆయన మాట్లాడారు. పార్లమెంట్ లో తెలంగాణ అస్థిత్వంపై ప్రశ్నించే వారు లేకపోవడంతోనే తీరని అన్యాయం జరిగిందన్నారు. విమర్శించారు. మేడి పండులాంటి బడ్జెట్ వల్ల పేదలు, సామాన్యులకు తీవ్ర నిరాశ కలిగిందన్నారు. తెలంగాణ ఎంపీలు, కేంద్ర మంత్రులు మనకు రావాల్సిన నిధుల గురించి ఎందుకు ప్రశ్నించలేదని మండిపడ్డారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న కౌశిక హరి

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందానికి ఘన స్వాగతం

గోదావరిఖని, జూలై 25: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనలో భాగంగా బయలుదేరగా గురువారం రాత్రి గోదావరిఖని పట్టణానికి చేరుకున్నారు. బసంత్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు కౌశికహరి, అనంతరం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని జ్యోతిక వీఐపీ గెస్ట్‌హౌస్ వద్ద మాజీ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తదితరులు ఘనస్వాతం పలికారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న రాజిరెడ్డి

సింగరేణి ఆధ్వర్యంలో వన మహోత్సవం

గోదావరిఖని, జూలై 25: సింగరేణి ఆర్జీ-1 పరిధి మేడిపల్లి ఓపెన్‌కాస్ట్ డంప్‌యార్డులో సింగరేణి యాజమాన్యం గురువాం వన మహోత్సవం చేపట్టింది. రామగుండం మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, కమిషనర్ శ్రీకాంత్, ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు లక్ష్మి మాజరై మొక్కలు నాటారు. ఇక్కడ సీఎంవోఐ నాయకులు పోనోగోటి శ్రీనివాస్, ఎస్‌వోటూ జీఎం రామ్మోహన్, ఏజీఎం పర్సనల్ సీహెచ్ లక్ష్మీనారాయణ, ఏరియా సేఫ్టీ అధికారి ఆంజనేయప్రసాద్, పీవో చంద్రశేఖర్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, మల్లికార్జున్, అభిలాష్, డీజీఎం వర్క్‌షాప్ జితేందర్ సింగ్, డీవైఎస్ వరప్రసాద్ ఉన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ జూలై 25: ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కార్పొరేట్ సేఫ్టీ జీఎం గురువయ్య, రెస్క్యూ జీఎం శ్రీనివాస్ రెడ్డి, రామగుండం సేఫ్టీ జీఎం గుప్తా, పీవో మధుసూదన్, ఎస్‌వోటుజీఎం వెంకటేశ్వర్‌రావు, అధికార ప్రతినిధి రాజేంద్రప్రసాద్, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, డీజీఎంలు ధనుంజయ్, వెంకటరామచంద్ర, హరినారాయణ, మాధవ రావు, షరీఫ్ మహమ్మద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రామగిరి, జూలై 25: సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలోని సెంటినరీకాలనీ ఎస్‌టీఈ ప్లాంట్ సమీపంలో గల నాలుగెకరాల విస్తీర్ణంలో వన మహోత్సవం చేపట్టారు. మంథని ఆర్డీవో హనుమా నాయక్, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఆర్జీ-3 ఇన్‌చార్జి జీఎం రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, ఎస్ఓటు జీఎం రఘుపతి, సత్యనారాయణ, శేఖర్, ఎన్విరాన్‌మెంట్ డీజీఎం రాజారెడ్డి, ఫారెస్టు డీజీఎం కర్ణ, చంద్ర శేఖర్, పీఓ రాజేందర్, పీఎం రవీందర్ రెడ్డి, సివిల్ ఇన్‌ఛార్జి రాజేంద్ర ప్రసాద్, రాజేశ్వరి, తహసీల్దార్లు రామచంద్రరావు, ఆరిఫొద్దీన్,ఎంపీడీవో శైలజారాణి పాల్గొన్నారు.

రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలి

ధర్మారం,జూలై25: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం రూ.లక్ష రుణమాఫీ ప్రక్రియను త్వరగా పూర్తి చే యాలని ఏవో ఎస్ఎంఎస్ పూర్ణిమ బ్యాంకు అధికారులను కోరారు. ఏవో పూర్ణిమ ధర్మారంలోని ఎస్‌బీఎస్, యూబీఐ, దొంగుర్తిలోని దక్కన్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్లు, ఫీల్డు ఆఫీసర్లను కలిశారు. రుణాల ప్రక్రియలో జాప్యం లేకుండా చూడాలన్నారు. లక్షలోపు రుణమాఫీ జాబితాలో పేర్లు లేని రైతులు ఆయా గ్రామాల ఏఈవోలకు వివరాలు అందజేయాలని సూచించారు.

మొక్కలు నాటాలి

పెద్దపల్లి రూరల్, జూలై 25: ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రధాన రహదారుల వెంట విరివిగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్డీవో బొద్దుల గంగయ్య తెలిపారు. రాఘవాపూర్, రంగాపూర్, సబ్బితం గ్రామాల్లో ఆర్డీవో గురువారం పర్యటించారు. రహదారుల వెంట అవెన్యూ ప్లాంటేషన్ కోసం చేపట్టిన పనులను పరిశీలించారు. ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, ఎంపీవో సుదర్శన్, ఏపీవో రమేశ్ బాబు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుడికి గాయాలు

రామగిరి, జూలై 25 : ఆర్జీ-3 డివిజన్‌లోని ఓసీపీ -1 లోని హెచ్‌డీ ఓబీ కంపెనీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడు ఆడెపు శ్రీకాంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రాజెక్ట్‌లోని క్వారీ వద్ద ముందుగా వేసిన హోల్‌లో బ్లాస్టింగ్ మెటీరియల్ నింపుతుండగా అకస్మాత్తుగా ఫైర్ అయి కాంట్రాక్ట్ కార్మికుడు శ్రీకాంత్ ముఖంపై చిమ్మడంతో గాయాలయ్యాయి. బాధితుడిని తోటి కార్మికులు అదే కంపెనీ వాహనంలో చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు.

రైతులకు పంటరుణాలు అందించాలి

ఎలిగేడు, జూలై 25: ఎలిగేడు సింగిల్ విండో పరిధిలోని రైతులకు పంట రుణాలను రెన్యూవల్ చేసి తిరిగి రుణాలు ఇవ్వాలని జిలా వ్యవసాయ సహాయ సంచాలకుడు (టెక్నికల్) కాంతారావు అన్నారు. గురువారం ఆయన ఎలిగేడు సింగిల్ విండో కార్యాలయాన్ని సందర్శించి రైతులు పొందిన రుణాలను పరిశీలించారు.

ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

సుల్తానాబాద్, జూలై 25 : ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్ సంబంధిత అధికారులకు సూచించారు. సుల్తానాబాద్ తహసీల్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. మీసేవ ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో జారీ చేయాలని సూచించారు.

ధర్నా ను జయప్రదం చేయండి

పెద్దపల్లి టౌన్/పెద్దపల్లి కమాన్, జూలై 25: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాని కోరుతూ ఈ నెల 31న ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్న ధర్నాను విజయంవంతం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేశ్ కోరారు. ధర్నాకు వెళ్తున్నందున అనుమతి ఇవ్వాలని కోరుతూ గురువారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఇక్కడ నాయకులు ఓదెల రమేశ్, ఎనగంటి పద్మ, కట్కూరి స్వరూప, జంగం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రామగుండం బీ థర్మల్ కేంద్రాన్ని కొనసాగించాలి

జ్యోతినగర్(రామగుండం), జూలై 25: రామగుండం లోని 62.5మెగావాట్ల బీ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఆర్ అండ్ఎం పనులతో మరమ్మతు చేసి కొనసాగించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ (1535) తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీని కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధలో సీఎండీని కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ వజీర్, ప్రధానకార్యదర్శి డీ రాధాకృష్ణ, జెన్‌కో విభాగం ప్రధానకార్యదర్శి గుర్రం కుమారస్వామి, రాష్ట్ర నాయకులు అబ్దుల్ తఖి, దానం నర్సింహారావు, విజయ్‌కుమార్, నగేశ్, వీ ధనయ్య, ఎం నర్సింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

ఐఎఫ్‌టీయూసీ నిరసన

గోదావరిఖని, జూలై 25: కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ గురువారం తిలక్‌నగర్‌లో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఇక్కడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈదునూరి రామకృష్ణ, ఈసంపల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు గుండేటి మల్లేశ్, స్వామి, భూషణం, ప్రసాద్, శేఖర్, దేవయ్య, మైపాల్, మనోజ్, రాజు, పద్మ, అవినాష్, రమేశ్, మల్లన్న ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

మంథని, జూలై 25: మంథని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ దుబాసి రవీందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌గా పని చేసిన హేమలత పెద్దపల్లికి బదిలీపై వెళ్లారు.

కార్పొరేట్ సేఫ్టీ జీఎంకు సన్మానం

రామగిరి, జూలై 25: ఈ నెలాఖరులో ఉద్యోగ విరమణ పొందనున్న సింగరేణి కార్పొరేట్ సేఫ్టీ జీఎం గురువయ్యను ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు సన్మానించారు. ఏపీఏ జీఎం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో కార్పొరేట్ సేఫ్టీ జీఎం గురువయ్య సత్కరించారు. కార్యక్రమంలో ఆర్‌జీఎం సేఫ్టీ జీఎం గుప్తా, పీఓ నాగేశ్వరరావు, ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, ఇంజినీర్ రఘురాం, మేనేజర్లు జనార్దన్, తిరుపతి తదితరులున్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

పెద్దపల్లి, జూలై25: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. పాఠశాల విద్యపై కలెక్టరేట్‌లో మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల కాంప్లెక్స్ హెచ్ఎంలతో కలెక్టర్ సమీక్షించారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు, కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.సమావేశంలో డీఈవో మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న ఇండ్లు ఖాళీ చేయాలి

పెద్దపల్లి టౌన్, జూలై 25: పెద్దపల్లిలోని 8వ వార్డులో శిథిలావస్థలో ఉన్న ఇండ్లల్లో ఉంటున్న వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ పునారావాస కేంద్రాల్లో చేరాలని కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి కోరారు. వార్డులో ఇండ్లు కూలే పరిస్థితిలో ఉన్నట్లయితే వెంటనే అమర్‌చంద్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పునారావాస కేంద్రానికి తరలివెళ్లాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 7569908965, 9959526637, 9100902543, 9989200646, 9100902361 మున్సిపల్ శాఖ సిబ్బందికి లేదా అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

సంక్షేమ అధికారులతో ఏజీఎం సమీక్ష

గోదావరిఖని, జూలై 25: సింగరేణి ఆర్జీ-1 పరిధి గనుల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తూ గైర్హాజరు ఉద్యోగులు, వారి పర్సనల్ ఫైల్స్ డిజిటలైజేషన్, సీఎంపీఎఫ్ నామినేషన్ల పెండింగ్, కారుణ్య నియామక ఉద్యోగాలపై గురువారం ఆయా గనుల సంక్షేమ అధికారులత